# శిష్టకరణజాతి గీతం

శిష్టకరణజాతిగీతం పోటీ ఫలితాలు

29-7-2023 నాడు శిష్టకరణాలవాట్సాప్ గ్రూపుల్లో పోటీప్రకటన వెలువరించడం జరిగింది.చివరితేది 10-8-2023 లోగా పంపండి అని తెలిపాము.తదుపరి ఆ తేదిని 31-8-2023 వరకు పొడిగించడం జరిగింది.మరలా 1-9-2023 ఒక్కరోజు గడువు పొడిగించడం జరిగింది. ఫలితాలు 15-9-2023 నాడు ప్రకటించడం జరుగుతుందని తెలపడం జరిగింది.అనుకోకుండా  ఆకస్మికంగా శిష్టకరణఓబిసి సాధన విషయంగా యన్ సి బి సి వారి హియరింగుకి ఢిల్లీ వెళ్ళడం జరిగింది. అందుకని 25-9-2023 లోగా ఫలితాలు ప్రకటిస్తామని తెలిపాము. గడువుకన్నా రెండురోజుల ముందుగా 23-9-2023 నాడే ఫలితాలు తెలుపుతున్నాము.

మాకు మొత్తం 25 ఎంట్రీలు వచ్చాయి. వాటిని న్యాయనిర్ణతలు, నిర్వాహకులు క్షుణ్ణంగా పరిశీలించిన తదుపరి విజేతలను ఎంపికచేయడం జరిగినది.మన శిష్టకరణగేయరచయితలు కవులు పంపిన 25 గీతాలు బాగున్నాయి. వాటిలో విజేతలను ఎంపికచేయడం కష్టమైనది.(అయితే ఒకటిరెండు గీతాలలో తప్ప ఏ గీతంలో కూడా శిష్టకరణ యువతకు దిశానిర్దేశం చేసే లిరిక్స్ కనిపించలేదు) మొదటి ఐదు ఉత్తమగీతాలు ఎంపికచేసిన తరవాత న్యాయనిర్ణేతలు మరొక ఆరు గీతాలను కూడా ఎంపికచేసి ప్రోత్సాహకనగదు బహుమతి అందజేయాలని నిర్ణయించడం జరిగినది.ఆ విధంగా విజేతలు పదకొండుమంది పేర్లు ప్రకటించుటకు సంతోషించుచున్నాము.

విజేతలు

**

మొదటి బహుమతి..డా. డబ్బీరు గోవిందరావు ..రూ 516/-

రెండవబహుమతి..శ్రీ బెహరా ఉమామహేశ్వరరావు..రూ 416/-

మూడవబహుమతి..డా. డివిఆర్ మూర్తి (శరత్కవి) రూ.316/-

నాల్గవ బహుమతి ..శ్రీ మోటూరి నారాయణరావు..రూ.216/-

ఐదవ బహుమతి..శ్రీ బలివాడ హరిబాబు..రూ.116/-

ప్రోత్సాహక బహుమతులు (6)

శ్రీ పి లక్ష్మణ్ రావ్ ..రూ 100/-

శ్రీ కె వి రాజారావు..రూ 100/-

శ్రీ టి పి ఆర్ పట్నాయక్ ..రూ 100/-

శ్రీమతి జే విజయకుమారి..రూ100/-

శ్రీ పట్నాయకుని రామకృష్ణారావు(రామతాత) ..రూ 100/-

శ్రీ యన్ హేమచంద్రపట్నాయక్ ..రూ100/-

వీరికి అభినందనలు

పాల్గొన్న వారందరికి ధన్యవాదాలు.

పాల్గొన్నవారి గీతాలన్నిటిని ఒకచోట పొందుపరిచి పిడియఫ్ గా తయారుచేసి కొద్దిరోజులలో గ్రూపుల్లో పెట్టడం జరుగుతుంది.

పోలుమహంతి ఉమామహేశ్వరరావు

సాహితీవేత్త, శ్రీకాకుళం

సదాశివుని లక్ష్మణరావు

విశాఖపట్నం

23-9-2023

| 1 | **మొదటి బహుమతి..డా. డబ్బీరు గోవిందరావు** |
|---|---|
| | చైతన్యగీతం<br><br>శిష్ఠ కరణ సోదరాయోచించి చూడరా<br>జాతిమంచి కోరి నీవు నీపైఖరిమార్చరా<br><br>నీజాతికి నిండుగానువిశ్వాసము చూపరా<br>పరులకొఅకునిరతమూయోచించుటచాలురా<br>నీసేవలు యందించి నీవారిని కాపాడు<br>నీజన్మకు నీకులమున సార్ధకతను చూపించు<br><br>ఎవరేదో అంటారని అణగి మణిగి బ్రతుకకు<br>నీవారిని బాగుచేయ యత్నమును వీడకు<br>పరులకు చేసిన మేలును నీవారికి చేస్తేను<br>పాపము కాదదియు పుణ్యమని తెలుసుకో<br><br>అవకాశం ఉన్నప్పుడు అనురాగం చూపించు<br>అణగారిన వర్గమునకు ఆసరాను యందించు<br>నీచెంతను నీవారికి నీడ కాస్త నందించు<br>మాటలుచెప్పుటకాదుచేతలులోచూపించు |
| 2 | **రెండవబహుమతి..శ్రీ బెహరా ఉమామహేశ్వరరావు** |
| | జయం మనదే! విజయం మనదే!<br><br>యువతీ యువకులార, రారండి!<br>    అలనాటి దివ్య చరితము<br>    ఆంధ్ర, ఒరిస్సా, కర్ణాటక,<br>    బెంగాలు నివాసులం<br>    శిష్టకరణ భాగ్యశీలురం<br>/జయం/<br><br>నాటి శాసనాలు చూడండి<br>కాయస్థులుగా కీర్తికెక్కాం, |

<table>
<tr><td></td><td>గౌఢ బ్రాహ్మణులుగ పేరుపొందాం<br>త్యాగశీలురం, దేశభక్తులం<br>/జయం/<br><br>రాజాస్థానాల మంత్రాంగం నడిపాం<br>గ్రామ గ్రామాలలో కరణీకం చేసాం<br>పాఠాలు బోధించే ఉపాధ్యాయులం<br>భారత జాతి నిర్మాతలమే<br>/జయం/<br><br>రాజ్యాలు పోయే, పాలనలు మారే<br>కరణాల స్థితి గతులు మారిపోయే<br>బ్రతుకు తెరువు కరువాయే<br>కాలం మారిన ప్రతిభ తగ్గలేదు<br>/జయం/<br><br>మన స్థితిగతులు మెరుగు పరచగ<br>బి.సీ.ని సాధించాం మనం<br>యువతీ యువకులారా<br>ఓ.బి.సీ.కోసం శ్రమించాలి<br>/జయం/<br><br>రారండి ఉద్యమించగ రారండి<br>మన ఐక్యత చాటి చెబుతూ<br>మన బంధువుల మేలు కోరి<br>శిష్టకరణ ధీరులార రారండి<br>/జయం/</td></tr>
<tr><td>3</td><td>మూడవబహుమతి..డా. డివిఆర్ మూర్తి (శరత్కవి)</td></tr>
<tr><td></td><td>** శిష్టకరణ సమైక్యతా గీతం **<br><br>పాడవోయి శిష్టకరణమా.. ఆడిపాడవోయి విజయగీతికా.. ఆ.. ఆ..<br>పాడవోయి శిష్టకరణమా.. ఆడిపాడవోయి విజయగీతికా.. ఆ.. ఆ..<br>పాడవోయి శిష్టకరణమా ...</td></tr>
</table>

| | |
|---|---|
| | నేడే సమైక్యతా దినం.. కులపెద్దల త్యాగఫలం..<br>నేడే సమైక్యతా దినం.. కులపెద్దల త్యాగఫలం..<br>నేడే ఉషోదయం... మనదే ఆనందం..<br><br>పాడవోయి శిష్టకరణమా.. ఆడిపాడవోయి విజయగీతికా.. ఆ.. ఆ..<br>పాడవోయి శిష్టకరణమా ...<br><br>ఓ.. ఓ.. ఓ..సమైక్యత వచ్చెనని సభలే చేసి<br>సంబరపడగానే సరిపోదోయి..<br>సమైక్యత వచ్చెనని సభలే చేసి<br>సంబరపడగానే సరిపోదోయి..<br><br>సాధించిన హక్కులకూ సంతృప్తిని పొంది... అదే విజయమనుకుంటే పొరపాటోయి...<br><br>ఆగకోయి శిష్టకరణమా.. కదిలి సాగవోయి ప్రగతివీరులా..ఆ..ఆ..ఆ<br>ఆగకోయి శిష్టకరణమా.. కదిలి సాగవోయి ప్రగతివీరులా..ఆ..ఆ...<br>ఆగకోయి శిష్టకరణమా...<br><br>అవకాశమందుకునే పోటీలొకవైపు.. సాధించాల్సిన ఉద్యోగమింకొకవైపూ..<br>అవకాశమందుకునే పోటీలొకవైపు.. సాధించాల్సిన ఉద్యోగమింకొకవైపూ..<br>అవినీతి.. బంధుప్రీతి.. చీకటి బజారూ..<br>అలముకున్న దేశంలో మనకు బేజారూ..<br><br>కాంచవోయి నేటి దుస్థితి.. అధిగమించవోయి కులపరిస్థితి..ఈ..ఈ..ఈ<br>కాంచవోయి నేటి దుస్థితి.. అధిగమించవోయి కులపరిస్థితి..ఈ..ఈ..ఈ<br>కాంచవోయి నేటి దుస్థితి...<br><br>పదవీ భేషజాలూ ఆర్థిక అంతరాలూ..<br>అహంకారనైజాలు విడవండి నేడూ..<br>పదవీ భేషజాలూ ఆర్థిక అంతరాలూ.<br><br>అహంకారనైజాలు విడవండి నేడూ..<br>ప్రతి కరణం మరియొకని ఆదుకునేవాడే..<br>ప్రతి కరణం మరియొకని ఆదుకునేవాడే...<br>తన సౌఖ్యం తన భాగ్యం పంచుకునేవాడే.. |

స్వార్థమే అనర్థకారణం..అది వదులుకొనుటే క్షేమదాయకం..
స్వార్థమే అనర్థకారణం..అది వదులుకొనుటే క్షేమదాయకం..
స్వార్థమే అనర్థకారణం...

కరణసమాజ నిర్మాణమే మన ధ్యేయం.. మన ధ్యేయం
మనజాతి జనుల సౌభాగ్యమే మన లక్ష్యం.. మన లక్ష్యం
కరణసమాజ నిర్మాణమే మన ధ్యేయం...
మనజాతి జనుల సౌభాగ్యమే మన లక్ష్యం..
కరణసమాజ నిర్మాణమే మన ధ్యేయం... మనజాతి జనుల సౌభాగ్యమే మన లక్ష్యం..

ఏకదీక్షతో గమ్యం చేరిననాడే.. లోకాన మన శిష్టకరణం సాధించునులే శుభఫలితం..
లోకాన మన శిష్టకరణం సాధించునులే శుభఫలితం
లోకాన మన శిష్టకరణం సాధించునులే శుభఫలితం.

## 4 నాల్గవ బహుమతి ..శ్రీ మోటూరి నారాయణరావు

గేయ శీర్షిక: శిష్ట కరణ చైతన్య గీతిక

పల్లవి:
పాడవోయి శిష్టకరణ చైతన్య గీతిక...
ఎగరేయి మన ఘన చరిత్ర పతాక
జాతిని జాగృతిజేసే
పనినీదే యువతరమా
రేపటి భవిత నీదేనని
తెలుసుకో నవతరమా ..
జై శిష్ట కరణమా.....జై జై శిష్టకరణమా..
!!జై.. శిష్టకరణమా!!..

చరణం :1
చిత్రగుప్తుని వంశమా..
మేధావుల వర్గమా..
నవభారత జగతిలో..

| | |
|---|---|
| | ప్రగతిపోరు చక్రమా..<br>దిగులు గుండెదారుల్లో<br>వెలుగు నిచ్చు తేజమా..<br>చెదరని ధరహాసంలో<br>చిరు ఆశాదీపమా ..<br>! జై.. శిష్టకరణమా!!..<br><br>చరణం:2<br>చేతిరాత వృత్తి మనది<br>బతుకు మార్చు శక్తి మనది<br>వినూత్న రీతి, యుక్తి మనది<br>ఓటమి జయించు సంపక్తి మనది<br>అడుగు ముందుకేయుమా<br>మనరాతను మార్చుకుంటు<br>మున్ముందుకు సాగుమా..<br>!!జై..శిష్టకరణమా!!..<br><br>చరణం:3<br>కలమే మన ఆయుధం<br>చదువులమ్మ కులదైవం<br>కాలానికి గాలం వేసే<br>విజ్ఞానం మన సొంతం<br>భూతల్లిని సేవించే సృష్టి<br>కరణాలం మనం<br>సంపదను సృష్టించే<br>శిష్ట శ్రామికులమే మనం<br>!!జై శిష్ట కరణమా..!!<br><br>చరణం: 4<br>శిష్టమనగ శాసనం<br>కరణమనగ వ్రాయటం<br>రాజశాసనాల ఆసనాల<br>నేపధ్యం మనదిరా<br>రాజుల రాజులజేసిన |

రాజసం మనదిరా

తలవంచకు ఎవరికీ

తల ఎత్తుకు బతకరా

!!జై.. శిష్ట కరణమా..!!

చరణం: 5

ఓబిసీ సాధనే మన

ముందున్న లక్ష్యం

సాధించే పోరులో

సాగాలి సమరం..

తీరం చేరేవరకు

కొనసాగిద్దాం మనపయనం..

విభేదాలు విడనాడి..

తారతమ్యాలు మరచి

చేరుదుమా మన గమ్యం..

చరణం:6

మనమంతా ఒక్కటేని

తెలుసుకోరా తమ్ముడా..

మనరక్తమొక్కటేనని

తలుచుకో సోదరా..

కలిసుంటే మన కలలు

ఫలించునని తలంచుకో ....

విడిపోతే మనమంతా

విఫలమేనని తెలుసుకో

!!జై.. శిష్ట కరణమా..!!

## 5 ఐదవ బహుమతి..శ్రీ బలివాడ హరిబాబు..

తరలి రండి... కదలి రండి శిష్టకరణ
మిత్రులారా ...
కలసి వచ్చి ....కదలిరండి... ....
శిష్టకరణ సభ్యులారా.....

మేమెంతో.... మాకంత...
నినాదంతో... ముందుకు పోదాం
ఆత్మగౌరవాన్ని వదలకండి...
పడిలేచే కెరటంలా రాటుదేలి..
ఆత్మవంచన వద్దు... ఆత్మ గౌరవం
మాకు ముద్దు?
తరలి..రండి !!
జమిందారుల బిడ్డలం
వూళ్ళేలిన రాజులం
చే జాపి ఎవరిని అడగం...
దాన ధర్మాలకు ధర్మ రాజులం..
తరలి రండి కదలి రండి శిష్ట కరణ
మిత్రులారా
కలిసివచ్చి కదలి రండి
శిష్టకరణ సభ్యులారా?

గర్జించే గుణం కాదు
శాసించే శ్వరం మనది
విరోదాలు విభేదాలు...
వైషమ్యం మనకొద్దు....
కనికరించు మనసు మనది....
తరలి రండి కదలి రండి శిష్టకరణ
బంధు మిత్రులారా
కలిసివచ్చి కదలి రండి
శిష్టకరణ సభ్యులారా!!

భిన్నత్వం... ఎకత్వంగా....
నిరూపించుదాం అజాత శత్రులమై
కలసిపోయి ....
ఓబీసి సాధన కై విజయ ఢంకా
పూరిద్దాం..
తరలి రండి తరలి రండి శిష్టకరణ కరణ
బంధు మిత్రులారా
కలిసి వచ్చి కదలి రండి
శిష్టకరణ సభ్యులారా....?

మన హక్కులను పదవులను
బాధ్యతగా గుర్తించి....
ప్రభుత్వాల కెరుకపరచి
కలం.... గళం... మాపేనని
నిజాయితీగ నిలువ రించి...
భావి తరాలకు బాసటై నిలుద్దాం
తరలి రండి తరలి రండి
శిష్ట కరణ బంధుమిత్రులారా
కలసి వచ్చి కదలి రండి
శిష్టకరణ సభ్యులారా....?
కదలాలి... కదలాలి కరణాల..
మనోరధం
శిష్టకరణ చైతన్య స్ఫూర్తి
కరిగిపోయే జ్ఞాపకాలను.. కదిలించి
వెలికి తీసి...
హక్కుల సాధనే మన లక్ష్యమణి గుర్తు
చేసి....
తరలి రండి!!

సోదర సోదరీభావం తో... గడప గడప కలుపుకొని
జిల్లా... జిల్ల పయనమై...
మన హక్కుల సాధనకు ఏకమవుదాం.....
తరలి రండి!!
అనాదిగా పునాదిపై పురపాలక సౌధాన్ని...
ఆదిశేషుడై మోసిన ఓ శిష్ట కరణమా....
శ్రమ భరితం త్యాగమయం నీ చరితం జన విధితం
తరలి రండి!!
ఆచారము సంస్కృతి అని స్వధర్మమ్ము సాహిత్యారాదన
స్వాతంత్రపు సాధన అన్నింటా నీ పాత్ర
అగ్రగణ్య నీ చరిత.... తరలి రండి!!
గ్రామానికి కరణమై.. న్యాయవాద నిర్మాణ వైద్యాధిరంగమై.....
ప్రజా క్షేమమే లక్ష్యం అదే అదే నీ పయనం.......
అటువంటి నీ యెడల అసూయలు ద్వేషాలా?
తరలి రండి!!
అధర్మాలు ఆక్రమణలు అడ్డుకున్న పాపానికి శతాబ్దాల కాలంగా
గ్రామాలను కంచ వలె
కాపాడిన కరణాలను కక్షగట్టి తీశారు.....
ఉన్నకంచ కంటి కళ్ళు లేని వంకలతో
డొంకదారి పట్టించి ప్రజల సొమ్ము దోచారు......
తరలి రండి!!
ఆశ్రిత వాత్సల్యము ఆత్మగౌరవం కలిగి....
అందరి మేలును కోరిన ఆత్మ పుత్రుడగు నీకు....
అడుగడుగునా బేదాల... అవమానపు వేదనలా....
వేరు చేసి వెళ్ళగొట్టుకుల్లుబోతు కుట్రలా..అందుకే
తరలి రండి కదలి రండి
శిష్ట కరణ బంధు మిత్రులారా......
కలసి వచ్చి కదలిరండి శిష్టకరణ సభ్యులారా!!

| 6 | **ప్రోత్సాహక బహుమతి -- శ్రీ పి లక్ష్మణ్ రావ్** |
| --- | --- |
| | పల్లవి :<br>----------<br>జనగణమన శిష్టకరణమా<br>మన జాతి చరిత్ర<br>బహు ఘనము సుమా !<br>జయ జయహో<br>విశిష్ట కరణమా<br>మన ఖ్యాతి నిలిచెను<br>ఆ చంద్రార్కమా !<br>//2//<br><br>చరణం 1<br>-------------<br>బ్రహ్మ శరీర సంతతి మనది<br>నియోగ బ్రాహ్మణ శాఖ మనది<br>రాజ శాసనం రాసింది మనమే<br>కళింగ రాజుల కరణం మనమే!<br>//జనగణమన//<br><br>చరణం 2<br>-------------<br>చదువుల తల్లి<br>మన కంఠ హారం<br>అక్షర జనని మన<br>హస్త భూషణం !<br>శ్రేష్టమైనవి మన ఇంటి పేర్లు<br>విశిష్ట ఋషులే మన<br>గోత్ర నామాలు !<br>//జనగణమన// |

| | |
|---|---|
| | చరణం 3<br>--------------<br>కలం యోధులు మన<br>సంతానం<br>బహుముఖ ప్రజ్ఞ<br>మన వారసత్వం !<br>ఒడిషా, కోస్తాంధ్ర<br>మన జాతి కిరీటం<br>దశదిశలా ఎగురుతుంది<br>మన ఖ్యాతి పతాకం<br>//జనగణమన//<br><br>ముగింపు<br>****<br>జయ జయహో<br>విశిష్ట కరణమా<br>మన జాతి చరిత్ర<br>బహు ఘనము సుమా<br>జనగణమన శిష్టకరణమా<br>మన ఖ్యాతి నిలిచెను<br>ఆ చంద్రార్కమా !<br>*** |
| **7** | **ప్రోత్సాహక బహుమతి -- శ్రీ కె వి రాజారావు** |
| | శిష్టకరణ జాతి గేయం<br><br>పల్లవి:<br>శిష్టకరణ సోదరా<br>విశిష్ట జాతి నీదిరా.<br>మానవాళి మేలుకోరి<br>ముందుకడుగు వేయరా.<br>చరణం 1:<br>రాజుల పాలన నాటికె వ్రాత<br>లోన దిట్టరా. |

| | |
|---|---|
| | జమీందారి జమానాలో విజ్ఞానపు పుట్టరా.<br>తెల్ల వాడు....ఏలు నాడు...<br>లెక్కలేయు బుక్కురా.<br>చరణం 2:<br>ఓ.....ఓ....తెలివంటే నీదిరా.<br>సులువంటే నీదిరా.<br>వివేకాన్ని పంచిపెట్టినావురా,<br>స్వామీ...<br>ఎందరో అజ్ఞానుల పాలిట...నీవే గురుస్థానం<br>పొందినావులేరా.<br>చరణం 3:<br>కథల రేడు, కవిగ వాడు,<br>ఇల మెచ్చిన ఇంజనీరు...<br>అధికారిగ,తెర వేల్పుగ...<br>కళ నేర్చిన ఆటగాడు...<br>మిసిమి వెలుగు రేఖరా..<br>మసక బారి పోకురా.<br>చరణం 4:<br>మారిన కాలపు జడిలో<br>నీరసించినావురా.<br>వారధి వేసిన చతురత<br>మరచిపోతివేమిరా.<br>ఘన యువత...మన చరిత.<br>కలం జాతికెవరు సాటి. |
| **8** | **ప్రోత్సాహక బహుమతి -- శ్రీ టి పి ఆర్ పట్నాయక్** |
| | ఢిల్లీలో ఢంకా కొట్టి!<br><br>శిష్టకరణ సోదరా! మన జాతి సహోదర!<br>జాతి క్షేమం కోరి అడుగు ముందుకేయరా!<br>చదువులమ్మ తల్లి దయతో మనము బ్రతికినాము౦రా!<br>ఘంటము  కలముబట్టి గ్రామ చరితము వ్రాశామురా!<br>ప్రభువు కైన ప్రజలకైన చదువులుసేర్పామురా! |

| | |
|---|---|
| | రాజు కైన రైతు కైన సేవలుజేసాయురా!<br>చిత్ర గుప్త వారసులమై చితికిబ్రతికామురా!! శిష్ట!!<br>రాజ్యము ఏలే రాజు లు మాన్యాలు ఇచ్చినా<br>గ్రామాధికారులమై గ్రామలు ఏలినా!?<br>ప్రతి ఊరికి గురువులుమైచదువులెన్నో నేర్పి నా!<br>చివరికి పల్లెనుండి దూరమైనాయురా<br>చింత లతో పట్టణాల బ్రతుకు మిగిలి పోయెరా! !.శిష్ట!!<br><br>రాజులు మన్ననల రమ్యమైన జాతి మనది<br>బృహస్పతికి సరితూగే బుద్ధి బలమేమనది<br>జ్ఞాన సరస్వతి ఇచ్చి న జ్ఞాన సంపద మనది<br>సిరిసంపదదూరమైన! చింత లబ్రతుకే మనది<br>ముందు తరం ముందు మనం దీనులగా<br>బ్రతికాము? !! శిష్ట!!<br>ఓ బి సి జై అంటూ జగన్నాథ్ రథం కదలాలి<br>పోలుమహంతివారిపోరు పొలిమేరలుదాటాలి<br>మనసంపద మన హక్కులు మనంసాదించాలి<br>డిల్లీ లో ఢంకా కొట్టి విజయం సాధించాలి!<br>శిష్ట కరణం జిందాబాద్!<br>భరతమాత కు జిందాబాద్!! |
| **9** | **ప్రోత్సాహక బహుమతి -- శ్రీమతి జే విజయకుమారి** |
| | పాడవోయి భారతీయుడా.. వరుస<br><br>పాడవోయి శిష్టకరణమా<br>చాటి చెప్పవోయి జాతి ఖ్యాతిని....."పాడవోయి "<br>మనమేలే ప్రగతి శీలురం<br>నడవాలి నవతరం..."మనమేలే"<br>చేరాలి ప్రగతి పధం<br>అందునులే విజయం..పాడవోయి"<br>ఓ...ఓ..ఓ..<br>రారండీ అందరు కదలి ఒకట్టై గూడి<br>వెలిగిద్దాము ఆశల దీపం..."రారండీ"<br>బాధ్యతగా ప్రతికరణం కృషి చేయాలోయి |

| | |
|---|---|
| | లేకుంటే మన కలలు కల్లలేనోయి<br>ఆగవోయి శిష్టకరణమా<br>వదలిపోకు శిష్టకరణసంఘము..<br>ఆగవోయి శిష్టకరణమా...<br><br>అవకాశం పొందకనే విద్యావంతులు..<br>ఎదురుచూస్తున్నారు ఉద్యోగం వైపు...<br>అవకాశం ,ప్రేరణలు లభియిస్తే చాలు<br>చూపుతారు తమలోని నైపుణ్యాలు<br><br>చేయి చేయి కలిపి చూడుమా<br>సాధించలేనిదేది లేదులే..<br>చేయి చేయి కలిపి చూడుమా...<br><br>లేవులెమనలో స్వార్ధపరత్వాలు<br>బంధాలు అనుబంధాలు<br>విడిపోదేనాడు<br>ప్రతి కరణం మరియొకని<br>ఆదుకునే వాడే<br>అభిమానం ,అనురాగం<br>కోరుకునే వాడే<br>వీడరాదు ఐకమత్యము<br>అది పెంచుకొనుట ప్రేమదాయకం<br>వీడరాదు ఐకమత్యము<br><br>మాటమాట కలుపుకుని<br>మనమొకటై<br>కరణజనుల ప్రగతికి తోడ్పడదాము<br>తోడ్పడుదాము.."మాట"<br><br>ఒకే మాటగా  ఒకటిగ నిలిచిన నాడే<br>ఎగురునులే మన జాతి పతాకం<br>పొంగునులే హృది ఆనందం<br>ఎగురునులే మన జాతి పతాకం<br>పొంగునులే హృది ఆనందం..."పాడవోయి" |

| 10 | **ప్రోత్సాహక బహుమతి -- శ్రీ పట్నాయకుని రామకృష్ణారావు(రామతాత)** |
| --- | --- |
| | శిష్ట కరణ జాతి గీతం<br>ప్రక్రియ:పేరడీ గీతం<br>చిత్రం: ఒరేయ్ రిక్షా!<br>పాట:రక్తంతో నడుపుతాను రిక్షాను.<br><br>పల్లవి:<br>ఆంధ్రాలో వెలుగుతున్న కిరణాలు<br>ఐక్యంతో మెలుగుతున్న కరణాలు! (2)<br>సంఘముగా కలసిమెలసి,<br>శ్రేణులుగా చేయికలిపి!<br>బంధాలను మెరుగు పరచి,<br>బేధాలను మదిని విడచి!<br>(ఆంధ్రాలో)<br>గ్రామాలకు తొలి గురువులు<br>మేధస్సుకు మింగురువులు!<br>(సయ్యారె సయ్యా సయ్యా సయ్యా)<br>వాక్పటిమకు, వాగ్ధాటికి,<br>వాగ్దేవికి వారసులు! (సయ్యా)<br>చదువులందు, సంధ్యలందు<br>మనమేగా... బహు పసందు!<br>(సయ్యా)<br>అచ్చతెలుగు మనమాట...<br>పెద్దలు ఇచ్చిన మూట! (2)<br>ఊరూ...వాడ ఎరిగినట్టి,<br>ఉత్తమ గుణములు కోట!<br>(ఆంధ్రాలో)<br>రాచరికపు కాలంలో...<br>కీలక విధులెన్నొ సలిపి! (సయ్యా)<br>రాజులేలు రాజ్యంలో...<br>రణతంత్రపు రచనజేసి! (సయ్యా)<br>రాజుల పరిపాలనలో... |

| | |
|---|---|
| | లోపాలను ఎత్తిజూపి! (సయ్యా)<br>సమానతకు పీటవేసి...<br>సమతకు బాటలు వేసి, (2)<br>భిన్నత్వపు హద్దు చెరిపి...<br>ఏకత్వపు రేఖ నిలిపి!<br>(ఆంధ్రాలో)<br>స్వాతంత్ర్యపు సాధనలో...<br>నడచిన మన కులం జనం! (సయ్యా)<br>ప్రజాతంత్ర కూటమిలో...<br>పాత్రులు మన బంధు గణం!(సయ్యా)<br>పాలక పదవుల యందున...<br>మేలురకపు ఏలికలం! (సయ్యా)<br>అన్యాయం, అక్రమాలు...<br>అడ్డుకునే నాయకులం! (2)<br>మన ఊళ్ళో ముమ్మాటికి...<br>మనదేగా జనం బలం!<br>(ఆంధ్రాలో)<br>బహుముఖ ప్రావీణ్యమున్న...<br>బడి పంతుల్లం మనము! (సయ్యా)<br>కలం పడితె కవితలెన్నొ...<br>కమ్మగనె రాయగలం! (సయ్యా)<br>గళం విప్పి గేయాలను...<br>గొప్పగనె పాడగలం! (సయ్యా)<br>మన ఊళ్ళో మన బతుకులు...<br>మారాజుగ సాగిపోయె, (2)<br>నగరాల్లో మన బతుకులు...<br>నత్తగులక నడకలాయె!<br>(ఆంధ్రాలో) |
| **11** | **ప్రోత్సాహక బహుమతి -- శ్రీ యస్ హేమచంద్రపట్నాయక్** |
| | భలే మంచిరోజు. బాణి.<br>భలే మంచి వారము .. శిష్టకరణ సంఘము...<br>సుగంధాలు చల్లే.. కుసుమాలము.. ఆ.. ఆ - |

| | |
|---|---|
| | సుగంధాలు చల్లే.. కుసుమాలము…................"భలేమంచి"<br><br>1)రాజరికపు వ్యవస్థలోన.. పట్టునాయకులమై నిలచి....<br>యుద్ధ తంత్ర రచనలు చేసి.. పేరుగన్న ప్రసిద్ధులం…......... "రాజరికపు" -<br>భరత మాత ముద్దు బిడ్డపై . జగతిని వెలుగులు నింపేమనము…................"భలేమంచి"<br><br>2) విద్య బోధించు గురువులుగా- గ్రామ కరణ ఉద్యోగులుగా...<br>సేవలందించి యున్నాము. ప్రగతి పథం లో నడిపాము…......... "విద్య"<br>నవ సమాజ నిర్మాణంలో - నడుం బిగించి కదిలాము…................"భలేమంచి"<br><br>3) విద్యలలో పిల్లలు మెరిసి.. విదేశాల్లో ఘనులుగ నిలచి...<br>వికసించే మన పిల్లలూ.. జాతి గర్వపడు రత్నాలు ….........'విద్యలలో<br>మన కీర్తిని నలు దిశలు చాటిన. ఉదయించే రవి కిరణాలు…................"భలేమంచి"<br>ఆ.. ఆ.. ఆ.. హా. |
| **12** | **శ్రీ లయస్ బగ్గాం శ్రీనివాసరావు** |
| | భిన్నత్వంలో ఏకత్వం<br>శిష్టకరణాల సృజనాత్మకత<br><br>ఒకచోట చేరి,<br>చేయి చేయి కలిపి,<br>శిష్టకరణ నేతలు నిలబడ్డారు ...<br>ఒకే లక్ష్యంతో, వారు గట్టిగా అంగీకరిస్తున్నారు,<br>ఓబిసి సాధనే,<br>వారి ఆశల పల్లకని ,<br><br>అవని అంతటా తమ స్వరాన్ని పెంచుతారు,<br>ఐక్యతతో, వారు ఓబిసి సాధించుతారు.. .<br><br>విభిన్న నేపథ్యాలు,<br>అయినా ఒకటే లక్ష్యం..<br>శిష్టకరణ సాధికారతే..<br>తమ గమ్యం..<br><br>ధైర్యంతో,<br>మనో స్థైర్యంతో.. |

| | |
|---|---|
| | అడ్డంకులే అవకాశాలుగా..<br>ముందుకు సాగారు<br>కార్యసాదకులుగా..<br><br>కలిసికట్టుగా..<br>ఒకే జట్టుగా..<br>మెట్టూ మెట్టూ అధిరోహించి,<br>అందరితోనూ ఆలోచించి..<br>ఆటంకాలను అధిగమించి..<br>ఓబిసి శిఖరం ,<br>అధిరోహించి..<br><br>అంతరాలను ఆదిలో తుంచి..<br>అపార్థాలనూ మదిలో తుంచి..,<br>విభజన రాగం ..<br>విభేద భావం..<br>విషం సమానం..,<br><br>దృఢ సంకల్పంతో సాగే ధీరులు..<br>శిష్టకరణాల<br>ఆశా జ్యోతులు..<br>భావితరాలకు<br>మార్గదర్శకులు ..<br><br>ఓబిసి మాట..<br>ఓబిసి బాట..<br>ఓబిసి పాట..<br>ఓబిసి అభివృద్ధికి కోట..<br><br>సవాళ్ల ద్వారా, రాటుదేలుతూ..<br>ఓబిసి కోసం, తప్పొప్పులు సరి చేస్తారు.<br>ఐక్యతతో సాధికారత పొంది, వారు ఓబిసి సాధిస్తారు,<br>కలిసిన వారి కలలు,<br>ఇలలో మెరిసి .. |

| | |
|---|---|
| | నమ్మిన వారి మనసులు మురిసి..<br><br>ఈ బంధం ఎప్పటికీ నిలిచి ఉండనీ..<br>శిష్టకరణ నాయకుల హామీ పండనీ ,<br><br>ఓబిసి కోసం కసరత్తు..<br>భావితరాలకు భవిష్యత్తు..<br>శిష్టకరణాల ఉపనిషత్తు.. |
| **13** | **శ్రీ వాడాడ ఉమామహేశ్వరరావు** |
| | // ఓబీసీ ఉద్యమ గీతం//<br><br>ఓ.బీ.సీ సాధనయే మన కర్తవ్యమ్<br>పోరాడి సాధించుటయే మన ధ్యేయం<br>సాధించే వరకు ఆగదు ఈ ఆరాటం<br>సాధించే వరకు సాగును ఈ పోరాటం //ఓబీసీ//<br><br>రండి రండి కదలి రండి<br>కదం తొక్కి కదలి రండి<br>శిష్టకరణ జనులారా కదలి రండి.<br>ఐకమత్యమే మన ఆయుధం //ఓబీసీ//<br><br>చేయి చేయి కలుపుదాం,<br>అడుగులో అడుగు వేసి నడుద్దాం,<br>మన గళాన్ని సర్కారుకి వినిపిద్దాం<br>మన నాయకుల కలలను సాకారం చేద్దాం.//ఓబీసీ//<br><br>శ్రీకాకుళంలో శ్రీకారం చుట్టుకున్న ఈ ఉద్యమం<br>సాగాలి ముందుకు సాగాలి, సాధించి తీరాలి<br>మన చరిత్రలు మనమే రాయాలి<br>మన భవితను మనమే తీర్చిదిద్దుకోవాలి.//ఓబీసీ//<br><br>కృష్ణారావుగారి నాయకత్వాన్ని బలపరుద్దాం,<br>పోలుమహంతిగారి పోరాటాన్ని సమర్థిద్దాం,<br>మన ధ్యేయం ఒకటే మన గమ్యం ఒకటే,<br>రండి రండి కదలి రండి కలసి పోరాడుదాం. //ఓబీసీ// |

| 14 | **శ్రీ గొడబ లోక మోహనరావు పట్నాయక్** |
|---|---|

శిష్టకరణజాతి గీతం

(గేయ రచన పోటీకి)

నేను ఎంచుకున్న బాణీ:- అల్లూరి సీతారామరాజు చిత్రం లోని "తెలుగువీర లేవరా"....

------------

సూర్యకాంతి కిరణమా...

జగతి నెలిగిన కరణమా...

సూర్యకాంతి కిరణమా-జగతి నెలిగిన కరణమా!

జాతి మనది విశిష్ట జాతి-శిష్టకరణ తేజమా!...

"సూర్యకాంతి..."

ఓ...ఓఓ...

బ్రహ్మ పుటుకతోనిచ్చిన అరణం మన కలమురా!

కరభూషణం అదేమనకు -మనచరితను నిలిపెరా!

"బ్రహ్మ..."

మరువ వలదు...

నిదుర వలదు...

మరువ వలదు-నిదుర వలదు విశిష్టజాతి మనదిరా!...

ఓ..ఓఓ...

నాటి చరిత...

మేటి ఘనత...

నాటి చరిత,మేటి ఘనత- ఆసేతుహిమము చాటి జెప్పె

అంగ ,వంగ,కళింగ-కాశి,మగధ, మాంచాల మేదియైన.

"నాటి చరిత..."

రారాజులకు మనమెరా!...

సర్వ శాస్త్ర మేధరా!...

"సూర్యకాంతి..."

ఓ...ఓఓ...

మన తేజం,...

మన రోషం...

| | |
|---|---|
| | మన తేజం,మన రోషం-మన ఐక్యత కలగలిపి!....<br>ప్రతి కరణం ప్రతిన బూని- పునర్వైభవమ్ము  కోరి...<br>గత తరాల మనప్రముఖుల- చరితలనే తిరుగ జదివి...<br>ఒక్కటిగా గళమెత్తాలీ...<br>శిష్టకరణ ,గళశంఖం పూరించాలీ...<br><br>వందే యువకరణం - వందే నవకరణం....<br>వందే యువకరణం - వందే నవకరణం...<br><br>ఓ...ఒఓ...<br>బహుముఖ ప్రజ్న శీలుడా-చిత్తగుప్త వంశీకుడా!...<br>దూరదృష్టి విశిష్ట శిష్టకరణమా!...<br>"బహుముఖ..."<br>అందుకో మా వినతులందుకో యువరాజా...!<br>జాతి వెలుగు యవశిష్టకరణమా!<br><br>ఓ...ఒఓ...<br>జాతిమేలుకోరి శ్రమను పంచుకొనగ     లేరా!<br>నీ-శ్రమశక్తితో మనజాతికి ఐక్యత నీరారా!...<br>ఒకే బాట నడుద్దాం - ఒకే మాట పలుకుదాం!...<br>నిశ్చయముగ-నిర్భయముగ అందరొకటిగ నడుద్దాం. |
| **15** | **శ్రీ శేషగిరి అరసాడ** |
| | శిష్ట కరణ జాతి గీతం పోటీలకు<br>కరణమా...<br>శిష్ట కరణమా..<br>కరణమా..<br>శిష్ట కరణమా..<br><br>కలం నీది అప్పుడు.<br>కాలం నీది అప్పుడు.<br><br>కరణమా...<br>శిష్ట కరణమా<br>కరణమా... |

శిష్ట కరణమా..

ఆ కలం ఏది? ఇప్పుడు..

ఆ కాలం ఏది? ఇప్పుడు..

కరణమా...

శిష్ట కరణమా..

కరణమా...

శిష్ట కరణమా..

రాజువే నువ్వు.. అప్పుడు.

రాజ్యంమే నీది.. అప్పుడు.

కరణమా...

శిష్ట కరణమా..

కరణమా...

శిష్ట కరణమా..

ఆ రాజు నువ్వు ఎక్కడ?

ఆ రాజ్యం నీది ఎక్కడ?

కరణమా...

శిష్ట కరణమా..

కరణమా...

శిష్ట కరణమా..

భూమియే నువ్వు..అప్పుడు

ఆకాశమే  హద్దు అప్పుడు

కరణమా...

శిష్ట కరణమా..

కరణమా..

శిష్ట కరణమా..

ఆ  భూమి ఎక్కడ ఇప్పుడు

ఆ ఆకాశం హద్దు ఎక్కడ

కరణమా..

శిష్ట కరణమా..

కరణమా..

శిష్ట కరణమా..

అప్పుడు కాదు ఇప్పుడు ..

ఇప్పుడే కాదు ఎప్పుడు

అప్పుడు కాదు ఇప్పుడు

ఇప్పుడే కాదు ఎప్పుడు

కలం మనది కరణమా..

కాలం మనది కరణమా..

రాజు మనం కరణమా

రాజ్యం మనం కరణమా

భూమి మనది కరణమా

ఆకాశం మనది

కరణమా

అప్పుడు కాదు ఇప్పుడు ..

ఇప్పుడే కాదు ఎప్పుడు

కరణమా..శిష్ట కరణమా ..

కరణమా..శిష్ట కరణమా

అప్పుడు కాదు ఇప్పుడు

ఇప్పుడే కాదు ఎప్పుడు

అప్పుడు కాదు ఇప్పుడు

ఇప్పుడే కాదు ఎప్పుడు

కరణమా...

శిష్ట కరణమా..

కరణమా...

శిష్ట కరణమా..

| | |
|---|---|
| 16 | **శ్రీ ప్రభాకరదాసు** |
| | సాగవోయి శిష్టకరణమా!<br>సాగి ఆగకోయి శిష్టకరణమా!<br><br>బీసీ చేకూరెననీ సభలేచేసి<br>సంబరపడగానే సరిపోదోయీ<br>సాధించినదానినే ప్రతి సభలో చెప్పి<br>అదే విజయమనుకుంటే సరిపోదోయి<br>ఆగకోయి శిష్టకరణమా<br>సాగి చేరవోయి ప్రగతి దారులా  సాగ...<br><br>పదవులె మనకీ లేవు<br>చదువులె అసలేలేవు<br>ఉన్నది ఒకదారే ఊడిగమే మేలా<br>ఎన్నాళ్ళీ చాకిరీలు బాకీబతుకులూ<br>అలిసివున్న నీజాతీ ఎటు దిగజారు<br><br>కాంచవోయి నీదు దుస్థితి<br>ఎదురించవోయి ఈ పరిస్థితి  .....సాగ..<br><br>ఓబీసీ సాధనలో సభలే చేసీ<br>నేనే నేనే అనుకుంటే సరిపోదోయి<br>అందరిని కలుపుకొని ఆడుగే వేస్తే<br>అదేవిజయమౌతుంది గమనించోయి<br>ఐక్యతే సమర్ధనీయమూ<br>అది వున్నచోట జయము తథ్యమూ<br>.......సాగ.... |
| 17 | **శ్రీమతి డాక్టర్ కుప్పిలి కీర్తిపట్నాయక్** |
| | శిష్టకరణ జాతి గీతం<br>(గుండమ్మకథ చిత్రంలో  "లేచింది మహిళాలోకం....బాణీ)<br><br>ప్రతిభను చూపెడి లోకం...<br>శిష్ట కరణం జాతి ముత్యం. |

| | |
|---|---|
| | ప్రతిభను చూపెడి లోకం.<br><br>నుదుటను వ్రాసిరి జన్మతః బ్రహ్మా<br>కరణం జన్మకు మూలం జీవం<br>ఇదియే సత్యం   తెలుసుకో చెల్లెమ్మా<br>ప్రతిభను....<br><br>జాతిని ఉన్నత స్తానము వుంచగ<br>పురుషులతో సరిసమానంగా నడచుచు<br>కరణం జాతికి వెలుగులు నింపీ..... ఈ...యిఈ<br><br>పట్టభద్రులు గా నిలిచారు...<br>శిష్ట కరణ మహిళలే నిలిచారు..<br>ప్రతిభను...<br>వినవే ఓ , అత్తమ్మ<br>సేవ కార్యక్రమాలు చేయడంలో<br>వీర వనితలు శిష్ట కరణ మహిళలే<br>ప్రతిభను......<br><br>అలుపెరగని కెరటాలుగా  కీర్తి ప్రతిష్టలు తెచ్చుకున్న కీర్తి ధామినిలుగా<br>సృష్టికే ప్రతి రూపంగా నిలిచారు శిష్టకరణం మహిళా మహారాణులు<br><br>ప్రతిభను... |
| **18** | **శ్రీ బెహరా నాగభూషణరావు** |
| | లేవండీ, కదలండీ.<br><br>కన రండీ  వినరండీ<br>లేవండీ  కదలండీ..<br>చూడండి<br>అటు చూడండీ.<br>పిలుపండి<br>ఇలవేలుపు పిలుపండీ<br>అదే చిత్రగుప్తుని పిలుపండి<br><br>పదండి ముందుకు |

పదండి త్రోసుకు
కొండలు గుట్టలు
నదులు ఎడారులు
ముల్లులు కష్టాలు
ఏవైనా మనకడ్డండి
కానే కావండీ.
లౌక్య వివేచన
శక్తి బల
యుక్తి చాతుర్య
తెల్పగ సిద్ధం
కారండి కదలండీ.
అటు ఒకటి
ఇటు ఒకటి
అసలొద్దండి
అందరం ఒకటే నండీ
అదే ఐకమత్య బలమండి.
తాతల నాటి మూతుల
నేతుల వాసనలు
మనకు వద్దండి.
మనవల నాటి సువాసనలే మనకు ముద్దండి.
విడి అయిన
వేరైనా
నేడు విరోధైనా
ఏకత్వ రేపు మనదేనండీ.

బుద్ధి బలంతో
నిస్వార్థంతో
అహింసా మార్గంలో
వృద్ధి కోసం
మనకోసం
మన వారి కోసం
ఏక బాటలో
అడుగు వేద్దామండీ.

పదండి ముందుకు

పదండి ముందుకు

అందరి మన్ననలు పొందేందుకు.

అన్నింటికీ పోటీ ఇచ్చేందుకు

అన్ని మావే అని

నిరూపించేందుకు

ఒకనాటి కరణ

ప్రాభవాన్ని మరల

పునరుద్ధరించేందుకు.

## 19 శ్రీ వాడాడ చంద్రశేఖరరావు

శిష్టకరణంజాతి గీతం పోటీ కొరకు నేనువ్రాసిన

ఈపాట (భద్రాచలం సినిమాలో ఒకటే జనం ఒకటే మరణం అనే సినిమా బానిలో వ్రాయబదినది.

□□□□□□□□□□□□□□

ఒకటే కులము ఒకటే బలము

ఒకటే మాట ఒకటే బాట

అడుగులోన అడుగు

వేసి నడుచుకుందాం

కులం గొప్పతనము

చాటి చెప్పుకుందాం

కష్టాలనైనా సుఖాలనైనా

కలసే అంతా పంచేసుకుందాం

పేదోళ్లు ఐనా పెద్దోళ్ళు ఐనా

మనమంతాను ఒకటే కులము!!ఒకటే కులము!!

1వ చరణం

కరణాల కులమంటే

రాజైనా జడవాలి

పాలకులు ఎవరైనా

చెప్పింది చేయాలి

గొప్పోళ్ల వంశంలో
మనమంతా పుట్టాము
ఈగొప్పా దేశంలో
మనశక్తి చాటాము

*బడులే లేని పల్లెల్లో
గురుపై చదువు నేర్పించాం
మనమే బడులు పెట్టించాం

*జననాలు ఐనా, మరణాలు ఐనా
కరణాల చేతి కలమే వ్రాయాలి
అన్నా తమ్ముళ్ళ ఆస్తైనగాని
కరణం గారొచ్చి పంచీపెట్టాలి!!ఒకటే కులము!!

2వ చరణం
ఎదురీది నిలుచుంటా
నాజాతి నీతివలె
శంఖాన్ని పూరిస్తా
ఆ అగ్ని జ్వాలవలే
అణువణువూ నోదిస్తా
అన్యాయం ఎదిరిస్తా
నాజాతి రక్షణకై
నాప్రాణం అర్పిస్తా

*తాతల, తండ్రుల త్యాగాన్ని
భావితరాలకు అందిస్తా
బాగుపడాలని ఆశిస్తా
*జన్మంటూ వుంటే మళ్ళీ పుట్టాలి
కరణాలఇంట్లో కలమే పట్టాలి
ఈకన్నతల్లి రుణమేతీర్చాలి
పండూవెన్నెల్లా వెలిగిపోవాలి!!ఒకటే కులము!!

| | |
|---|---|
| **20** | **శ్రీ ఎ వి ఎస్ పట్నాయక్** |
| | జయ జయ విజయ శిష్టకరణాలు.... \|\|జయ\|\|<br><br>జ్ఞాన విజ్ఞాన తేజస్సులు<br>విద్యాదాతలు - కార్యదర్శులు<br>లేఖకులు – పాలకులు<br>ఆస్థాన వ్యూహకర్తలు, \|\|జయ\|\|<br><br>నిష్ఠ విశిష్ఠ శిష్టకరణాలు<br>కవులు, కళాకారులు<br>పట్నాయకులు, పాత్రోలు<br>సమాజ ప్రగతిశీలురు \|\|జయ\|\| |
| **21** | **శ్రీ ఆంజనేయ శ్రీ** |
| | 'అమెరికా అబ్బాయి' చిత్రగీతిక, సినారె గీతానుసరణ, గానం: సుశీల.<br><br>ఏ దేశ మేగినా! ఎందు వసియించినా!<br>ఏ దేశమేగినా ఎందు వసియించినా..<br>ఏ పీఠమెక్కినా ఎవ్వరెదురైనా<br>పొగడరా 'కరణాల ఘన కీర్తిని<br>నిలుపరా మన జాతి నిండు గౌరవము .<br><br>ఆరుద్ర కొనియాడా నాడూ ;<br>'కవిత' కరణాలకే సొంతమన్నాడూ!<br>నినదించ నలుదిశల మన ఘనత :-<br>'స్ఫూర్తి నింపంగ భవ్య 'విద్యాప్రదాత.<br>వేదాలు వెలసిన ధరణిలో.... "2"<br><br>అమర నాదాలు పలికినా అవనిలో<br>లక్షల నిరక్షర కుక్షులక్షులు తెరవని నాడు.<br>వికసించె మనలో విజ్ఞాన కుసుమాలు - ... "ఏ దేశ"<br><br>సంఘాలెన్ని ఉన్ననేమిరా?<br>గమ్యమ్ము ఒకటే గదరా? |

| | |
|---|---|
| | పేదకు సంఘమే సాయమ్మురా!..<br>ధనికులు దాతలై నిలవాలిరా!<br>గాలికి, గంగకు లేవు అంతరంగాలు<br>మనలో కూడదు 'తగాదాలు ;<br>విడనాడ అందరూ విభేదాలు ! ......॥ ఏదేశ<br><br>పెద్దల మాటను పిన్నలు పెడచెవిన పెట్టొద్దూ...<br>సంఘాల సమైక్య మార్గం విడవద్దూ. .........."పెద్దల<br><br>రాగ ద్వేష తిమిరాన్ని తొలగించూ ;<br>లక్ష్య సాధనే ముఖ్యమని తలపించూ ;<br>అందరి నోట సమైక్యతను పలికించ!<br><br>పదునారు శాఖల కరణాలు 'శంఖమ్ము' పూరించ 1<br>వెలుగించు స్నేహదీపం'; సంకల్పం - సాధించ!<br><br>(స్నేహదీపం వెలుగించు; సంకల్పం సాధించ!) |
| **22** | **శ్రీ బెహరా వెంకటరమణ** |
| | -: పల్లవించు శిష్టకరణాల పరి మళాలు:-<br><br>సాకీ:-<br>జయహో...కరణమన్న...<br>జయహో.. శిష్టకరణమన్న...<br>జయహో... శిష్టకరణమన్న.....<br><br>పల్లవి:-<br>ఊరు వాడ పేరుతో నీ ఇంటి పేరు సార్థకం!<br>నీ దివ్యమైన నామంతో జపియించే పల్లెజనం.<br>ఊరికి వారధిగా. శిష్టకరణ జెండా ఎగురవేసి.<br>భూమి. హక్కు. ఇచ్చే కరణమయ్యా : అయినావు ..........-"ఊరు-వాడ"<br><br>చరణం1:-<br>మక్కువ. బెలగాం వారు అందరికి ఆదర్శం !<br>మార్కొండ పుట్టివారు మానవత్వం పెంచారు.<br>సినిమా ప్రపంచానికి కొండవలస పేరు చాటారు. |

| | |
|---|---|
| | బహుముఖ ప్రజ్ఞ వంతులు ఎందరో ఉన్నారు............" ఊరు వాడ<br><br>చరణం 2:-<br>అందమైన లోకానికి- అనంత పట్నాయకుల వారు<br>వంశధార. రూపకర్త. మన సి.ఆర్.యమ్. పట్నాయక్.<br>ఖ్యాతిని గాంచినారు. కీర్తి ప్రతిష్ఠలు తెచ్చినారు...<br>అఖండ విజయాలతో... పట్నాయకుల మని పించినారు..<br><br>1) పట్నాయకుల మ నిపించి నారు..<br>2) పట్నాయకుల మని పించినారు...<br>3) పట్నాయకులమనిపించి నారు.... |
| **23** | **శ్రీ ఢిల్లీ శంకర పట్నాయిక్ పక్కి** |
| | భరతమాత బిడ్డలం<br>జనజాగృత పౌరులం<br>నయన ధీర వీరులం<br>శిష్టకరణ కులస్తులం......<br><br>కలం పడితే అక్షరం నాట్యం చేస్తుంది.....<br>వ్యాజ్యం పడితే న్యాయ దేవత లాస్యం చేస్తుంది...<br>రాతే మన ప్రాణవాయువు....<br>రాతే మన జీవాయువు... 1<br><br>భరతమాత బిడ్డలం......<br><br>పంటల్లో లెక్కలైనా....<br>భూముల్లో చుక్కలైనా....<br>మన మాటే వింటాయి...<br>మన బాటే అంటాయి.....2<br><br>భరతమాత బిడ్డలం......<br><br>ఊరి పేరే ఇంటి పేరు...<br>కరణమై పెంచాము జోరు...<br>మనమే లేకుంటే లెక్కలన్నీ బేజారు...<br>పామరుల ఆశలు చేజారు..... 3 |

| | |
|---|---|
| | నాటి చరితలు రావాలి...<br>నేటి భవితలు మారాలి....<br>మేటి రాతలు రాయాలి....<br>కోటి సూర్యులై వెలగాలి....<br>కోటి సూర్యులై వెలగాలి...4<br>భరతమాత బిడ్డలం...... |
| **24** | **శ్రీ యు సుబ్రహ్మణ్యం** |
| | ఎలుగెత్తి చాటరా.<br><br>పల్లవి... ఏ పాట పాడను. ఏమని పాడను. ....[2 times])<br><br>నేటి నా కుల స్థితిని చూసి ఏమని పాడను<br>అలనాటి దేవరాయ వైభవం<br>ఇలనాటి మన కులస్థితి సంసయం......"ఏ పాట"<br><br>చరణం :- 1<br><br>ఏకులం నీదంటే కరణం, అంటు<br>ఎలుగెత్తి చాటుకుందాం<br>కరణకులం అంటే కల్మషం లేని<br>కులమంటు పిడికె లెత్తి చాటుకుందాం.<br><br>ఊరు వాడ ఒక్కటై, ఉప్పెనలా అడుగేసి<br>మనమంతా ఒక్కటే అంటూ<br>ఎలుగెత్తి చాటుదాము..... ........[ఏ పాట...]<br><br>చరణం:- 2<br><br>యుగాలుగా మనమంతా దగా పడుతూ ఉన్నాము..<br>మేలు కొనకపోతే మనకు మేలు జరగదు.<br>అనాదిగా మనమంతా అనచి వేయ బడుతున్నాము..<br>తిరుగుబాటు చేయకుంటే ఫలితం ఉండదు ..........[ఏపాట! |

| | |
|---|---|
| | చరణం :- 3<br><br>బానిసత్వం వదిలేయ్.<br>బాధత్యగా అడుగేయ్<br>భావితరంలోని మనకు తిరుగేలేదోయ్<br>ఆదమరపు వదిలై<br>ఆచితూచి అడుగై<br>అంధకారం పారద్రోలి వెలుగులతో నింపై............... ॥ఏ పాట.... |
| **25** | **శ్రీ డా.పి.సింహాచలం విశాఖ పట్నం** |
| | శిష్ట కరణ కుల జాతి గీతం<br><br>ఉద్భవించినది<br>బ్రాహ్మణ కులం నుండి<br>మన శిష్ట కరణ కులం<br><br>కలం సారధి ధీరులు<br>అక్షర నాట్యపు వీరులు<br>రణరంగం త్రుంచే శూరులు<br>కలం పట్టే ఆదర్శ మూర్తులు<br><br>అక్షర లక్షల విన్యాసలం<br>అక్షర జ్యోతుల కాంతి<br>కిరణాలం<br><br>గ్రీమోద్యోగ వ్యవస్థ లో<br>మున్సబు కరణాలం<br>రెవెన్యూ, ఇంజ నీరింగ్<br>రైల్వే శాఖ లలో పేరు<br>సంపాదించిన వారెంద రో..<br><br>ఊరు పేరే మన కులం<br>ఇంటి పేరు గా స్థిర పెట్టారు<br>మన తాత ముత్తాతలు<br><br>కీర్తి ఖ్యాతి గడించే వారెంద రో |

| | |
|---|---|
| | కుల సాంప్రదాయాలను<br>కాపాడే వారెందరో...<br><br>సంగీత సాహిత్య న్నృత్య<br>కళాకారులెంద రెందరో<br>కుల ప్రతిష్ట ను కాపాడే<br>వారెంద రెందరో ...<br><br>మన కుల సంఘాల<br>చక్కగా బాధ్యత తో<br>చేర్పించారు బి.సి.<br>జాబితా లో....<br>సాగిస్తున్నారు<br>ఓబిసి కేటగిరీ కై<br>మన కుల సంఘాల<br>పెద్దలు...<br><br>ఎన్ని అవస్థలు పడినా<br>అష్ట కష్ట నష్టాలనుభ వించినా<br>కాపాడు కుంటాం<br>శిష్ట కరణ కుల గౌరవం!! |
| **ధన్యవాదాలు** | |